క్లుప్తంగా

'బడ్జెట్‌లో విద్యారంగంపై సవతి ప్రేమ'



మాట్లాడుతున్న నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్: విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం 7.57 శాతం నిధులు కేటాయించి సవతి ప్రేమ చూపించిందని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లాకు యూనివర్సిటీ కేటాయిస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సుశాంత్, చరణ్, తేజ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో వార్షికోత్సవం

పెంచికల్‌పేట్: పెంచికల్‌పేట్ మండలంలోని సంజీవనగర్, పెంచికల్‌పేట్ ప్రాథమిక పాఠశాలల్లో బుధవారం పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. అనంతరం విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం విజయ నిర్మల, హెచ్‌ఎంలు ప్రియాంక, అయేషా, ఉపాధ్యాయులు సతీశ్, తిరుమల, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పన్నుల వసూళ్ల ప్రక్రియ వేగవంతం చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం పట్టణంలోని బ్రాహ్మణవాడలో మున్సిపాలిటీ అధికారి రవికుమార్, సిబ్బంది ఉదయ్‌కుమార్‌లు ఇంటింటికి తిరుగుతూ ఇంటి పన్నులను వసూలు చేశారు. ఇళ్ల వద్దకే అధికారులు వచ్చి పన్నులు వసూలు చేస్తుండగా, ఇంటి యజమానులు వారికి సహకరిస్తూ పన్నులు చెల్లించారు.

విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి

నార్నూర్: విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పెందూర్ దాదిరావు అన్నారు. బుధవారం మండలంలోని మాన్కాపూర్ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే క్రమశిక్షణతో చదువుతూ తాము అనుకున్న లక్ష్య సాధన కోసం కష్టపడి చదవాలన్నారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ధన్ను, వార్డెన్ చౌహాన్ సుభాష్, నాయకులు ఆత్రం జలీమ్ సావ్, మెస్రం మోతిరం, కొట్నాక శ్రీరామ్ పాల్గొన్నారు.

శనగ కొనుగోళ్లు చేపట్టాలని నిరసన

ఆదిలాబాద్‌టౌన్(జైనథ్): జైనథ్ వ్యవసాయ మార్కెట్‌యార్డులో శనగ కొనుగోళ్లను వెంటనే చేపట్టాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని అంతరాష్ట్ర రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ శనగ కొనుగోళ్లను ప్రారంభించి మూడు రోజులవుతున్నా.. ఇప్పటి వరకు పంటను కొనుగోలు చేయకపోవడంపై మండిపడ్డారు. మార్కెట్‌యార్డులో కూలీల నుంచి డబ్బులు వసూలు చేయడం సరికాదన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రతీతి గింజ కొనుగోలు చేశామన్నారు.

'గోండుగోవారీలను ఎస్టీ జాబితాలో చేర్చాలి'

ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో నివసిస్తున్న గోండు గోవారిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కలిసి విన్నవించారు. హైదరాబాదులో బుధవారం కులసంఘ సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఎస్టీ జాబితాలో చేర్చకపోవడంతో అనేక ఇబ్బంది పడుతున్నామన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఊర పిచ్చుకల ఆవశ్యకతపై అవగాహన

ఆదిలాబాద్‌టౌన్: ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం వైల్డ్ లైఫ్ ఫొటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై పిచ్చుకల ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. పిచ్చుకల సంఖ్య క్రమంగా తగ్గుతుందన్నారు. విచ్చలవిడిగా క్రిమి సంహారక మందుల వాడకం వలన పిచ్చుకలు మృత్యువాత పడుతున్నాయన్నారు.

పాఠశాలలకు నిధుల వరద

- నిర్వహణకు విడుదల చేసిన ప్రభుత్వం
- విద్యార్థుల సంఖ్య ఆధారంగా కేటాయింపు
- క్రీడల నిర్వహణకు ప్రత్యేక నిధులు



కెరమెరిలోని ఎమ్మార్సీ కార్యాలయం



కేజీబీవీలో చదువుతున్న విద్యార్థులు

కెరమెరి: గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ప్రభుత్వ పాఠశాలలకు నిధులు మంజూరయ్యాయి. గత ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి నిధులు విడుదల చేసేది. కానీ ప్రస్తుత ప్రభుత్వం పాఠశాల నిధులతో పాటు క్రీడా, బడిబాట, సెల్ఫ్ డిఫెన్స్, సేఫ్టీఅండ్‌సెక్యూరిటీ, యూత్ అండ్ ఇకో, ఈబీఎస్‌బీ తదితర నిధులను కూడా మంజూరు చేయడంతో ప్రభుత్వ బడులు ఇక అభివృద్ధి పథంలో పరుగులు తీయనున్నాయి.

రెండో విడత..

ప్రభుత్వ పాఠశాలల నిధులకు సంబంధించి రెండో విడత నిధులు విడుదలయ్యాయి. 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి మొదటి విడత నిధులు 50శాతం ఆగస్టులో విడుదల కాగా తాజాగా మిగతా 50 శాతం నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీటితో పాటు క్రీడల నిర్వహణ, మండల విద్యావనరుల కేంద్రం, క్లస్టర్ పాఠశాలల సముదాయాలకు కూడా నిధులు మంజూరయ్యాయి.

ఎమ్మార్సీకి రూ.74 వేలు..

స్కూల్‌గ్రాంట్‌తో పాటు మండల విద్యావనరుల కేంద్రానికి, స్కూల్ కాంప్లెక్స్ పాఠశాలలకు క్రీడల నిర్వహణ నిధులు కూడా ప్రభుత్వం మంజూరు చేసింది. ఎమ్మార్సీకి రూ.74 వేలు మంజూరు కాగా ఒక్కో క్లస్టర్ పాఠశాల సముదాయానికి రూ.28 వేల చొప్పున నిధులు విడుదలయ్యాయి. వీటితో పాటు క్రీడల నిర్వహణకు ప్రాథమిక పాఠశాలలకు రూ. 5 వేలు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు రూ.10 వేలు చొప్పున అన్ని పాఠశాలలకు నిధులు మంజూరయ్యాయి. ప్రాథమిక పాఠశాలలకు క్రీడా నిధులు రూ. 5000, ప్రాథమికోన్నత పాఠశాలలకు రూ.10వేలు, ఉన్నత పాఠశాలలకు రూ. 25 వేలు, బడిబాటకు రూ.1000, సెఫ్టి సెక్యూరిటీకి రూ.500, ఉన్నత పాఠశాలల్లో సెల్ఫ్‌డిఫెన్స్ కోసం రూ.15 వేలు, ప్రాథమిక స్థాయి బడులకు యూత్ అండ్ ఇకో క్లబ్స్‌కు రూ. 3000, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు రూ. 5000, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కోసం ప్రతీ పాఠశాలకు రూ.1000 చొప్పున నిధులు విడుదలయ్యాయి. నిధుల వినియోగానికి సంబంధించి రెండేళ్ల నుంచి పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ సిస్టం (పీఎఫ్‌ఎంఎస్)తో ప్రధానోపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థిక సంవత్సరం ముగింపు గడువు తక్కువగా ఉండడంతో ఏం చేయాలో అర్థం కాక తిప్పలు పడుతున్నారు.

విద్యార్థుల సంఖ్యతో..

ప్రభుత్వం పాఠశాలల నిర్వహణకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఏటా రెండు విడతలుగా నిధులు విడుదల చేస్తుంది. విద్యార్థుల సంఖ్య 1 నుంచి 30 వరకు ఉంటే రూ.10వేలు, 31 నుంచి 100లోపు ఉంటే రూ.25 వేలు, 101 నుంచి 250 లోపు ఉంటే రూ. 50వేలు, 251 నుంచి 500 వరకు ఉంటే రూ.75 వేలు చొప్పున సంవత్సరానికి నిధులు మంజూరు చేస్తుంది. మండలంలోని 90 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ఆశ్రమ పాఠశాలలు ఉండగా, మూడు కాంప్లెక్స్ సముదాయాలు, ఒక ఎమ్మార్సీ ఉంది. పాఠశాలల్లో 5230 మంది విద్యార్థులు చదువుతున్నారు. రెండో విడతలో పాఠశాలలకు రూ. 29,41,680 నిధులను విడుదల చేసింది. ఈ నిధులను తాగునీటి, పాఠశాలలకు సంబంధించిన చిన్నచిన్న మరమ్మతులు, చాక్‌పీసులు, రిజిష్టర్లు, ఇతర రికార్డులు కొనుగోలు, పరీక్షల నిర్వహణ, జాతీయ పండుగల నిర్వహణ, తదితర అవసరాలకు వినియోగించాల్సి ఉంటుంది.

నిధులు సద్వినియోగం చేసుకోవాలి



ఇటీవల మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వివిధ రకాల నిధులు మంజూరయ్యాయి. వీటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి. పక్కదారి పట్టిస్తే ఊరుకోం. వచ్చిన నిధులను పాఠశాలల అభివృద్ధికి వాడుకోవాలి. టీఎల్‌ఎంతో విద్యా బోధన చేయాలి. ఏ కంపోనెంట్ కింద నిధులు విడుదలయ్యాయో వాటికే ఖర్చు చేయాలి.

– ఆడే ప్రకాశ్, ఎంఈవో, కెరమెరి

విద్యార్థులను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్‌రూరల్: విద్యార్థులను విజ్ఞాన వంతులుగా తీర్చిదిద్దాలని, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారం మండలంలోని మోతుగూడ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల వివరాలు, వంట, పారిశుద్ధ్యం, సరుకుల నాణ్యత, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. తరగతి గదులు, మూత్రశాలలు, వంట గది పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే బంగారు భవిష్యత్తు

తిర్యాణి: విద్య ద్వారానే బంగారు భవిష్యత్తు ఉంటుందని రెబ్బెన సీఐ బుద్దే స్వామి అన్నారు. బుధవారం మండలంలోని చెలిమల బాలికల ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు ఆందోళన గురికావద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

బీసీ రిజర్వేషన్లతో అంబరాన్నంటిన సంబరాలు



ఆసిఫాబాద్‌అర్బన్: బీసీ సంఘం ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



కెరమెరి: క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆసిఫాబాద్‌అర్బన్: అసెంబ్లీలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ చట్టం చేసిన సందర్భంగా బుధవారం జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వివిధ కుల సంఘాల నాయకులు జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌక్ వద్ద నాయకులు రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం టీపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. అధ్యక్షుడు రూప్‌నార్ రమేశ్, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తం, బాలేశ్, ప్రధాన కార్యదర్శి గాజుల జక్కన్న, రమేశ్, మారుతి పటేల్, లహుకుమార్, శంకరన్న, మెంగాజీ, ప్రహ్లాద్, నాందేవ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావ్ ఆదేశాల మేరకు డీసీసీ కార్యాలయంలో, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాం నాయక్‌ల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, బీసీల ఆరాధ్య దైవం జ్యోతిబాపూలే విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు. మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, రూప్‌నార్ రమేశ్, నిజాం, మసాడె చరణ్, మారుతిపటేల్, మురళీ, మల్లేశ్ ఉన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కెరమెరి: బీసీ రిజర్వేషన్ బిల్లుతో పాటు ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన నేపథ్యంలో బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మహాత్మ గాంధీ, జ్యోతిరావు పూలే ప్రతిమలకు పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ సమగ్రకుటుంబ సర్వేలో భాగంగా ప్రభుత్వం నిర్వహించిన కులగణన రిపోర్టును అసెంబ్లీలో ప్రవేశపెట్టి సభ్యుల మద్దతుతో బిల్లు ఆమోదం పొందడం హర్షనీయమన్నారు. ఏ ప్రభుత్వం చేయని సాహసం సీఎం రేవంత్ రెడ్డి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఆత్రం కుసుంబ్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునీర్ అహ్మద్, నాయకులు ఎల్లప్ప, సుదర్శన్, నగేశ్, తిరుపతి, హన్మంతు, శంకర్, గిద్దప్ప, ఆత్రం లింబారావు, న్యానేశ్వర్, జలపతిరావు, జగన్నాథ్‌రావు, రవి, వెంకటస్వామి, రాజు తదితరులు ఉన్నారు.

పాఠశాలలో 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్'



విద్యార్థులతో ఉపాధ్యాయులు

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా హెచ్‌ఎం విజయనిర్మల మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా హర్యానా రాష్ట్రానికి చెందిన సంస్కృతి, సంప్రదాయాలు, భాషా, ఆచార వ్యవహారాలపై అవగాహన కల్పించామన్నారు. విద్యార్థులు హర్యానా రాష్ట్రానికి సంబంధించిన వివిధ రకాల బొమ్మలను గీయగా వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాషా, గంగాభవాని, లక్ష్మీ, అఫ్తాబ్, ఈశ్వర్‌రావు, సంతోష్, ధన్‌రాజ్, భారతి, ఆత్మరాం, సాధియా, భాగ్యశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

వంద రోజులు పని కల్పించాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రవీణ్ కుమార్

వాంకిడి: జాబ్‌కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి ఉపాధిహామీ పథకంలో వంద రోజులు పని కల్పించాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పని ప్రదేశంలో కనీస వసతులు ఉండేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నర్సరీలలో నాటిన విత్తనాలు పూర్తిస్థాయిలో మొలకెత్తేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఖాళీ బ్యాగులో నారు నాటాలని, ఎండలు పెరుగుతున్న దృష్ట్యా నీడ కోసం గ్రీన్‌నెట్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఆర్‌డబ్ల్యూస్ ఏఈ శైలెందర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో శ్రావణ్ కుమార్, ఈసీ మోసిస్ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం



బెజ్జూర్: మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



ఆసిఫాబాద్‌అర్బన్: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

బెజ్జూర్: రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడంపై ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల సత్యనారాయణ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు కోసం గత 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ఫలించిందన్నారు. జిల్లా అధ్యక్షుడు కొండ్ర బ్రహ్మయ్య, నాయకులు తిరుపతి, శ్రీను, వెంకటేశ్, శంకర్, మహేశ్, అనిల్, సునీల్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకేంద్రంలో..

ఆసిఫాబాద్‌అర్బన్: ఎస్సీ వర్గీకరణ చట్టం మాదిగ అమరవీరుల త్యాగాల ఫలమని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు రేగుంట కేశవ్‌రావ్ మాదిగ అన్నారు. ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ బిల్లు తెలంగాణ శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌక్ దీక్ష శిబిరం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. సాగర్, అశోక్, యశోద, శ్రావణ్, సంతోష్, నరేశ్, మురళీ, జక్కన్న, రమేశ్, పురుషోత్తం, విశ్వనాథం, బాలేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి



విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న ఎస్సై, సిబ్బంది

చింతలమానెపల్లి: చదువులో రాణించి విద్యార్థులు భవిష్యత్తు నిర్మించుకోవాలని మండల విద్యాధికారి జయరాజ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండల విద్యాధికారి జయరాజ్ మాట్లాడుతూ విద్యార్థులకు 10వ తరగతి ఎంతో ముఖ్యమైనదన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్సై నరేశ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు నేర్చుకోవడంతో ఆగిపోకుండా ఉద్యోగాలు సాధించాలన్నారు. అనంతరం ఇదే పాఠశాలలో చదువుకుని చింతలమానెపల్లి పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బసార్కర్ కాంత 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సంబంధిత సామగ్రిని ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ దౌలత్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

క్రమం తప్పకుండా టీకాలు తీసుకోవాలి



టీకాల కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న వినయ్ ఉప్రె

వాంకిడి: గర్భిణులు, పిల్లలు క్రమం తప్పకుండా రోగనిరోధక టీకాలు తీసుకోవాలని మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వినయ్ ఉప్రె అన్నారు. బుధవారం మండలంలోని ఇందాని గ్రామంలో నిర్వహించిన టీకాల కార్యక్రమాన్ని సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తరుచూ నీరు తాగుతుండాలని, అలసటగా అనిపిస్తే ఓఆర్‌ఎస్ తాగాలని తెలిపారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి పెందుర్ రవిదాస్, సిబ్బంది మమత, కాంత, భగవాన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

'సదరం సర్టిఫికెట్ ఇప్పించేందుకు కృషి'



పరామర్శిస్తున్న ఎన్‌ఆర్‌హెచ్‌సీ సభ్యులు

కెరమెరి: మండలంలోని లక్మాపూర్ గ్రామానికి చెందిన దివ్యాంగుడైన శ్రీకాంత్‌కు సదరం ధ్రువీకరణ పత్రాన్ని అందించేలా కృషి చేస్తామని (ఎన్‌ఆర్‌హెచ్‌సీ) జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేశ్ అన్నారు. బుధవారం బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించారు. చాలా కాలంగా వెన్నుపూస వంగి ఉందని, గత పదేళ్లుగా సదరం సర్టిఫికెట్ కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదన్నారు. ఈ విషయమై జిల్లా వైద్యాధికారితో మాట్లాడి సదరం ధ్రువీకరణ పత్రంపై తగు న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా వైస్ చైర్మన్లు పెందోర్ శ్రీనివాస్, రాథోడ్ గోపాల్, కెరమెరి చైర్మన్ అర్జున్ ఉన్నారు.

చిన్నారుల ప్రయాణం ప్రమాదకరం!



కౌటాల: ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల ప్రయాణం ప్రమాదకరంగా ఉంటోంది. కౌటాల మండల కేంద్రంలో నిత్యం పరిమితికి మించి ప్రైవేట్ వాహనదారులు విద్యార్థులను పాఠశాలలకు తరలిస్తున్నా పోలీసులు, పాలకులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఒకే ఆటోలో 20 మందికి పైగా విద్యార్థులను తరలిస్తుండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు పాఠశాలలకు చెందిన టాటా ఏసీ వాహనాలు, ఆటోలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

దేవాలయ నూతన కమిటీ ఎన్నిక



పూజలు చేస్తున్న సభ్యులు

కౌటాల: మండలంలోని గురుడుపేట శివఆంజనేయ దేవాలయ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా నగోసే వసంత్, ఉపాధ్యక్షుడిగా ఎల్కుచ్చుల వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా మెర్పల్లి నారాయణ, ప్రధాన సలహాదారుగా మోర్లె రామయ్య, గౌరవ అధ్యక్షులుగా రత్నం మల్లయ్య, సభ్యులను ఎన్నుకున్నారు. ఆలయాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు సత్తయ్య, నాయకులు గెడెం శ్యామల, తిరుపతి, మెర్పల్లి బ్రహ్మయ్య, నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.